# కామ్రేడ్ మల్లెల రామన్న ఆశయ సాధనకై పోరాడుదాం



❖ సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ (ప్రజాపందా) జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం
❖ టియుసిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే యాకూబ్ షావలి

**దశ, మణుగూరు:** కామ్రేడ్ మల్లెలమల్లెల ఆశయ సాధనకై పోరాడాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం,టియుసిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే యాకూబ్ షావలి అన్నారు. శనివారం కామ్రేడ్ రామన్న సంతాప సభ టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన మణుగూరులోని గుట్టమల్లారంలో జరిగింది. ఈ సంతాపసభలో వారు పాల్గొని మాట్లాడారు. ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ మల్లెల రామన్న సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా), ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ కార్మికుల, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేశాడు అన్నారు. దోపిడీ, పీడనలు లేని సమసమాజ స్థాపన కోసం కలలు కన్నాడు అన్నారు. మణుగూరు ప్రాంతంలో పార్టీ విస్తరణకు, ట్రేడ్ యూనియన్ విస్తరణకు కృషి చేస్తున్న క్రమంలో అకస్మాత్తుగా ప్రమాదవశాత్తు మరణించడం బాధాకరమన్నారు. కామ్రేడ్ రామన్న మృతి మణుగూరు ప్రాంత పార్టీకి, ట్రేడ్ యూనియన్‌కి, విప్లవోద్యమానికి తీరనిలోటు అన్నారు. కామ్రేడ్ రామన్న మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మణుగూరు ప్రాంతంలో పార్టీని, ట్రేడ్ యూనియన్ ను బలోపేతం చేసి బలమైన విప్లవోద్యమాన్ని నిర్మించడమే కామ్రేడ్ రామన్నకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. అందుకోసం పార్టీ, ట్రేడ్ యూనియన్ కార్యకర్తలు అందరూ కృషి చేయాలన్నారు. రామన్న ఆశయ సాధన కోసం పోరాడాలన్నారు. ఈ సంతాప సభలో సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) నాయకులు శెట్టిపల్లి నాగేశ్వరరావు, కోళ్ల.వెంకటేశ్వర్లు, బత్తుల. వెంకటేశ్వర్లు, పి. సంజీవరెడ్డి, మిట్టపల్లి రాజేందర్, జంపాల యాకయ్య, ఎన్.రాజశేఖర్ రెడ్డి, జల్లా అశోక్, సాంబ, యాకూబ్, సమ్మన్న, సతీష్, రాజ్ కుమార్, అయోధ్య, వి.జానయ్య, ఆర్. వెంకటేశ్వర్లు, యాలాద్రి, లక్ష్మణ్, సత్యనారాయణ, నిర్మల, రావులపల్లి ప్రభాకర్, తిరుపతి, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలకు రూ. 1,000 కోట్లు

❖ ప్రథమ విడతగా రూ. 300 కోట్లు విడుదల



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** రాష్ట్ర ప్రభుత్వం 2027లో గోదావరి పుష్కరాల నిర్వహణ కోసం భారీగా నిధులు కేటాయించింది. మొత్తం రూ. 1,000 కోట్ల బడ్జెట్‌ను పుష్కరాల పనుల కోసం మంజూరు చేసిన నేపథ్యంలో తొలి విడతగా రూ. 300 కోట్లు విడుదల చేశాయని అధికారులు తెలిపారు. ఈ నిధుల ద్వారా భద్రాచలం, ధర్మపురి, బాసర, కాళేశ్వరం వంటి గోదావరి తీరంలోని ప్రధాన పుణ్యక్షేత్రాల్లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాలని ముఖ్య ఉద్దేశ్యం. పుష్కరఘాట్ల నిర్వహణకు అవసరమైన ప్రణాళికలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టనున్నారు.రోడ్ల విస్తరణ మరియు పుష్కరఘాట్లు మరమ్మత్తులకు, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య, రక్షణకు ఖర్చు చేయనున్నారు. ప్రాంతీయ అభివృద్ధికి బలమెస్తున్న ఈ కేటాయింపుల ద్వారా పర్యాటక ఆకర్షణలు పెరుగుతాయని, స్థానిక ఆర్థికతకు కూడా గణనీయమైన తోడ్పాటుగా నిలుస్తుందని అధికారులు భావిస్తున్నారు. తద్వారా పుష్కరాలకు వచ్చే వేలకొద్దీ భక్తులకు సౌకర్యవంతమైన, శుభ్రమైన, సురక్షితమైన వాతావరణం సమకూరేలా చర్యలు తీసుకోవాలని కేబినెట్ హెచ్చరించింది. స్థానిక సంస్థలు, పంచాయతీలు మరియు పౌర సంఘాలతో సమన్వయం చేయడం ద్వారా పునర్నిర్మాణ పనులు వేగవంతం చేయాలని రాష్ట్రప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## ప్రభుత్వ భూమిని పట్టా భూమంటూ మోసం..!


❖ బాధిత దంపతులు పడోరే సంగీత – సురేష్ ఆవేదన



**దశ, ఆసిఫాబాద్:** "ఇల్లు కట్టుకుని ప్రశాంతంగా జీవించాలని కలలు కన్నాం... కానీ బంధువులే మమ్మల్ని నట్టేట ముంచారు" అంటూ బాధిత దంపతులు పడోరే సంగీత, సురేష్ కన్నీటి పర్యంతమయ్యారు. ఆసిఫాబాద్ మండలంఅంకుసాపూర్ గ్రామానికి చెందిన పడోరే నారాయణ, ఆయన కుమారుడు పడోరే బాబురావు కలిసి ప్రభుత్వానికి చెందిన ఎల్టీఆర్ భూమిని పట్టా భూమిగా నమ్మించి రూ.7 లక్షల 60 వేలకు తమకు అమ్మారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఇల్లు నిర్మించుకోవాలనే ఆశతో అప్పులు చేసి ప్లాటు కొనుగోలు చేసిన తమకు, అది ప్రభుత్వ భూమి అని తర్వాత తెలిసి షాక్‌కు గురయ్యామని పేర్కొన్నారు. "మీరు ఇచ్చిన భూమి ప్రభుత్వానికి చెందినదైతే మా డబ్బులు మాకు తిరిగి ఇవ్వండి, లేదంటే మీ పట్టా భూమిలో మాకు స్థలం ఇవ్వండి" అంటూ వేడుకున్నప్పటికీ, "భూమి లేదు... డబ్బులు లేవు. మీ దిక్కున చెప్పుకోండి" అంటూ అవమానించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, విషయం బయటకు చెబితే పోలీస్ స్టేషన్‌కి వెళ్లినా మీ అంతు చూస్తామని పడోరే నారాయణ, బాబురావు వారి కుటుంబ సభ్యులు బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధిత దంపతులు వాపోయారు.

## గంజాయి సాగు, అక్రమ రవాణాపై ఉక్కుపాదం

❖ సమన్వయంతో కట్టడి చర్యలు చేపట్టాలి: కలెక్టర్ కె. హరిత



**దశ, ఆసిఫాబాద్:** ఆసిఫాబాద్ జిల్లాలో గంజాయి సాగు, వినియోగం, అక్రమ రవాణాపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కె. హరిత ఆదేశించారు. శనివారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) చిత్తరంజన్, ఆసిఫాబాద్ ఆర్డీఓ లోకేశ్వర్ రావుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా గంజాయి సాగు జరిగినా, అక్రమ రవాణాకు పాల్పడినా ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమన్నారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలను రవాణా శాఖ అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు.కల్లు కాంపౌండ్‌లలో విక్రయించే తెల్లకల్లుకు నమూనాలు సేకరించాలని, అక్కడ సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో ఉన్న పాన్ దుకాణాలను కఠినంగా తనిఖీ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గంజాయి సాగు చేసే వ్యక్తులకు ప్రభుత్వ పథకాలను రద్దు చేయాలని స్పష్టం చేశారు. అడవుల్లో గంజాయి సాగు జరగకుండా అటవీ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, మెడికల్ షాపుల్లో అధిక మోతాదులో మత్తు మందులు కొనుగోలు చేసే వారి వివరాలను సేకరించాలని సూచించారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లలో అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులపై నిఘా పెంచాలని తెలిపారు."గంజాయి వినియోగం వల్ల యువత ఆరోగ్యపరంగా, ఆర్థికంగా నాశనం అవుతున్నారు. కుటుంబాలు చితికిపోతున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేసిన కలెక్టర్, గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.



## రైతు కూలీల గొంతుక ఏఐకేఎంఎస్

**దశ, మునగాల:** రైతు కూలీల గొంతుక ఏఐకేఎంఎస్ అని ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి డేవిడ్ కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో నిర్వహించిన అఖిలభారత రైతు కూలీ సంఘం కోదాడ డివిజన్ ఏడవ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, దేశంలో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా పాలకులు విస్మరించారని అన్నారు. దేశానికి అధికార మార్పిడి జరిగి 79 ఏండ్లవుతున్న నేటికీ రైతు పండించిన పంటకు మద్దతు ధర లేదని అన్నారు.

రైతు పండించిన పంటకు రైతు ధర నిర్ణయించే హక్కు కోసం ఏ.ఐ.కే.ఎం.ఎస్ పోరాడుతుందని అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మధ్య దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య, అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి ఉదయగిరి, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మేకల కనకారావు,నాగయ్య, గుండు నాగేష్, పొన్నం బ్రహ్మం, బూరగుమ్మల కోటయ్య, వట్టెపు కోటయ్య, సాంబయ్య, లచ్చి నర్సు, గడ్డం సైదులు, ఎల్లవుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో తప్పుడు ఎస్సీ ధ్రువపత్రాల కుట్ర

❖ విహెచ్‌పి కలెక్టర్ దరఖాస్తు సమగ్ర విచారణ

**దశ, బూర్గంపాడు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలో కొందరు క్రైస్తవ మతాన్ని స్వీకరించిన వ్యక్తులు తాము హిందువులమని తహసీల్దార్ కార్యాలయంలో తప్పుడు సమాచారం ఇచ్చి ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు పొందుతున్నారని విశ్వహిందూ పరిషత్ ఆరోపించింది. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి తప్పుడు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను రద్దు చేయాలని కోరుతూ శనివారం పాల్వంచలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్‌కు విహెచ్‌పీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విహెచ్‌పీ నాయకులు మాట్లాడుతూ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 మరియు 1950 రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారు క్రైస్తవ మతాన్ని స్వీకరిస్తే బీసీసీ కేటగిరీగా పరిగణించబడతారని తెలిపారు. అయితే పాల్వంచ మండలంలో కొందరు మత మార్పిడి చేసుకున్నప్పటికీ తప్పుడు ధ్రువీకరణలతో ఎస్సీ హక్కులు పొందుతున్నారని ఆరోపించారు. దీంతో నిజమైన ఎస్సీలకు దక్కాల్సిన రాజ్యాంగ పరమైన ప్రయోజనాలు దూరమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ్ సంఘటన కార్యదర్శి గడిదేసి వెంకటేశ్వర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంఘటన కార్యదర్శి గంగాధరి సీత, పాల్వంచ ప్రఖండ అధ్యక్షుడు గుగులోతు లింక్ నాయక్, ఉపాధ్యక్షుడు చల్లా లింగన్న, కార్యదర్శి దాసరి మాధవరావు, సహ కార్యదర్శి వేములపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




## మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం మాది



❖ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ రూపురేఖలు మార్చేస్తా....
❖ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తున్నా....
❖ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి....
❖ తుర్కయంజాల్, తొర్రూర్ డివిజన్లలో పర్యటన...
❖ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే...

**దశ, ఇబ్రహీంపట్నం:** బీఆర్ఎస్ మాదిరిగా ప్రజలను మాటలతో మభ్యపెట్టేది లేదని.... చేతలతో చేసి చూపించేది కాంగ్రెస్ ప్రభుత్వమని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులతో మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ రూపురేఖలు మార్చటమే లక్ష్యంగా కృషిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని తొర్రూర్ డివిజన్ పరిధిలోగల మునగనూర్, ఇంజాపూర్, బ్రాహ్మణపల్లి, తుర్కయంజాల్ డివిజన్ పరిధిలోని రాగన్నగూడ, కమ్మగూడ, యంజాల్ లోని పలుకాలనీల్లో ఆయన పర్యటించారు. రూ.8.9కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. కాలనీల్లో ఎదురవుతున్న సమస్యల దృష్ట్యా ప్రత్యేక చొరవతో హెచ్ఎండీఏ ద్వారా ఈ నిధులను మంజూరు చేయించి, రోడ్ల నిర్మాణం పూర్తిచేయించినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం దీర్ఘకాలిక లక్ష్యంతో చేస్తున్న కార్యక్రమాలకు బీఆర్ఎస్ అడ్డుతగులుతోందని... ఇదిలా కొనసాగితే ఆ పార్టీ నేతలకు ప్రజలు గతానికి మించిన రీతిలో బుద్ధిచెబుతారని హెచ్చరించారు.

## ఉస్మానియా యూనివర్సిటీలో అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

❖ ఏబీవీపీ ఓయూ ప్రెసిడెంట్ గెల్లు శేఖర్ డిమాండ్

**దశ ఓయూ:** ఉస్మానియా యూనివర్సిటీలో అధ్యాపకుల నియామకాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఓయూ ఏబీవీపీ ప్రెసిడెంట్ గెల్లు శేఖర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దాదాపు 12½ సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల పరిస్థితిలో పెద్దగా మార్పులు చోటుచేసుకోలేదన్నారు. రెండు ప్రభుత్వాలు మారినా యూనివర్సిటీల అభివృద్ధి, అధ్యాపక నియామకాల విషయంలో స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.ఇటీవల రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీకి వచ్చి యూనివర్సిటీలో రిక్రూట్మెంట్ చేపడతామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి నోటిఫికేషన్ విడుదల కాకపోవడం విద్యార్థులను



నిరాశకు గురిచేస్తోందన్నారు.ఉస్మానియా యూనివర్సిటీలో మొత్తం సుమారు 1268 ప్రొఫెసర్ పోస్టులు ఉండగా ప్రస్తుతం కేవలం 312 మంది రెగ్యులర్ ప్రొఫెసర్లతోనే యూనివర్సిటీ నడుస్తోందని పేర్కొన్నారు.అధ్యాపకుల కొరత కారణంగా పరిశోధన రంగం తీవ్రంగా దెబ్బతింటోందని, విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. అనేక విభాగాలు గెస్ట్ ఫ్యాకల్టీ ఆధారంగా నడుస్తుండటం వల్ల విద్యా ప్రమాణాలు తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యంగా పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులు సరైన గైడెన్స్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఉస్మానియా యూనివర్సిటీతో పాటు రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని గెల్లు శేఖర్ డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆలస్యం చేయకుండా రిక్రూట్మెంట్ ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





## ఐక్య పోరాటాలతోనే కార్మిక హక్కుల సాధన సాధ్యం

- కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి
- కార్మిక పక్షాన నిలిచే ఏఐటీయూసీ, ఎర్రజెండానే.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శికూనంనేని సాంబశివరావు.
- కూనంనేని సమక్షంలో ఏఐటీయూసీ, సిపిఐలో చేరిన కార్మికులు



**దశ, పాల్వంచ:** ఐక్య పోరాటాలతోనే కార్మిక హక్కుల సాధన సాధ్యమవుతుందని, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికులంతా ఎర్రజెండా నీడలోకి రావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ మున్సిపల్ శాఖ వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 90 మంది కార్మికులు శనివారం కూనంనేని సమక్షంలో ఏఐటీయూసీ, సిపిఐ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన ఎర్ర కండువాలు కప్పి పార్టీలోకి, యూనియన్లోకి సాదరంగా ఆహ్వానించారు.

అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో కార్మికులు, ఉద్యోగులు అనుభవించే ప్రతి హక్కు ఏఐటీయూసీ కృషి, పోరాట ఫలితమేనని అన్నారు. పనిభద్రత, కనీస వేతనాలు అమలు చేయడం పాలకులు, యాజమాన్యాల భాద్యత అని, ఈ భాధ్యతను విస్మరించి పాలనా సాగిస్తున్నారని అన్నారు. కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మికుల సంక్షేమాన్ని యాజమాన్యాలకు, పారిశ్రామిక వేత్తలకు తాకట్టు పెడుతోందని విమర్శించారు. ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు కేంద్రంలోని మోడీ సర్కార్ ఊడిగం చేయడం మినహా ఈ దేశ ప్రజలకు, కార్మికవర్గానికి చేసింది శూన్యమని అన్నారు. చట్టాల, హక్కుల అమలుకోసం కార్మికులు తిరగబడాలని, కార్మికవర్గం తిరగబడితే పాలకులు మేడలువంచక తప్పదన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి SK సాబీర్ పాషా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్ కార్పొరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వరరావు గుర్రం వెంకటేశ్వర్లు నామ కీర్తి గొర్లె అన్నపూర్ణ, సీపీఐ ఎఐటియుసి నాయకులు వేముల కొండలరావు, అన్నారపు వెంకటేశ్వర్లు ఇట్టి తదితరులు పాల్గొన్నారు. CPI పార్టీ లోకి చేరిన వారు ఏలూరు రామారావు, ఏలూరు విజయలక్ష్మి, దొనకొండ రామకృష్ణ AITUC లోతదితరులు చేరారు.




## బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియలో అందరూ పాల్గొనాలి

- భద్రాచలం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్‌గా రావులపల్లి రాంప్రసాద్

**దశ, చర్ల:** భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు చేపట్టిన మొదటిసారిగా శనివారం చర్ల మండల పర్యటనకు విచ్చేసిన రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, వాసు రాజు కలిసి ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని కార్యకర్తలకు పార్టీ సభ్యత్వం నమోదు ప్రక్రియలో భాగంగా చర్ల మండలంలోని 36 బూతులు గాను 72 మంది ఏజెంట్లను ప్రకటించారు. అనంతరం కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, మాత రాము, పంజా రాజు, కాకి అనిల్, గోరంట్ల వెంకటేశ్వరరావు, అంబోజి సతీష్, కుప్పాల సౌజన్య, కారం కన్నారావు, సాదిక్, తెల్లం లక్ష్మీనారాయణ, సృజన్ కుక్క, డప్పు సాయి, గాధంశెట్టి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు పట్టణ అభివృద్ధే ధ్యేయం

- పినపాక శాసనసభ్యులు పాయ వెంకటేశ్వర్లు



**దశ, మణుగూరు:** మణుగూరు మున్సిపాలిటీ లో ఐదు కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.. అన్నారం బైపాస్ రోడ్డు సైట్ లైన్ నిర్మాణం పనులకు 43 లక్షలు, శాంతినగర్ సైడ్ నిర్మాణ పనులకు 23 లక్షలు ,కోటకట్ట ప్రాంతంలో సైడ్ డ్రయిన్ నిర్మాణ పనులకు 47 లక్షలు, పాత మణుగూరులో సైట్ అండ్ నిర్మాణ పనులు 42 లక్షలు, గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతంలో సైటర్ నిర్మాణ పనులు 48 లక్షలు, మంగల్ కట్ట ప్రాంతాల్లో సైడ్ బ్రాండ్ నిర్మాణ పనులకు 47 లక్షలు, నాయుడు కుంటలో కూడిక తీత మరియు అభివృద్ధి పనులకు 2.50 కోట్లు మొత్తం సుమారుగా 5 కోట్లు అభివృద్ధి పనుల కు శంకుస్థాపనలు జరిగాయి. ఈ శంకుస్థాపనలో మున్సిపాలిటీ శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ పావని, వర్క్ ఇన్స్పెక్టర్ అనిల్, పిరికి నాకి నవీన్, శివ, బానోతు లక్ష్మణ్, దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, కూచిపూడి బాబు, వెంకన్న, రాంబాబు, కురం రవి, దొడ్డపునేని మధు, తాతా ప్రసాద్, తమ్మిశెట్టి సాంబ, ఆముదాల శ్యామల, వేముల స్వరూప, బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం అడిగితే రైతుల పై కేసులా?

- మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్




**దశ, మధిర:** నెల 15 రోజులుగా రైతులు పడుతున్న కష్టాలను పట్టించుకోకుండా దున్నపోతు మీద వర్షం కురిసినట్లు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని జడ్పీ మాజీ చైర్మన్ బిఆర్ఎస్ మధిర నియోజకవర్గం ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు అన్నారు. మొక్కజొన్న కొనుగోలు చేయడానికి రాజకీయం చేస్తూ అధికారులు పక్షపాతం చూపుతున్నారని ఆయన ఆరోపించారు.కడుపు మంటతో రైతులు ఆందోళన చేస్తే రైతులపై అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తున్నారు అని అన్నారు. చింతకాని రైతుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పార్టీ నాయకులు మంకెన రమేష్, బొడ్డు వెంకట రామారావు, పొనుగోటి రత్నాకర్, గురజాల హనుమంత రావు, బొగ్గారపు రాంబాబు గడ్డం శ్రీనివాస రావు, పిన్నెల్లి శ్రీనివాస రావు, చంద్రయ్య, చిట్టుమోదు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ పధకాలు ప్రచారం చేయాలి

- BJP రాష రాష్ట్ర నాయకులు తూళ్ల వీరేందర్ గౌడ్

**దశ, భద్రాచలం:** భద్రాచలంలోని రెడ్డి సత్రంలో నిర్వహించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా "పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్" కార్యక్రమంలో పాల్గొని "కార్య విస్తరణ" అంశంపై రాష్ట్ర నాయకులు తూళ్ల వీరేందర్ గౌడ్ ప్రసంగించారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారి "ఏకాత్మ మానవతావాదం" సిద్ధాంతం భారతీయ జనతా పార్టీకి మార్గదర్శక సూత్రమన్నారు. సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరాలని ఆయన కలలు కన్న "అంత్యోదయ" భావనను సాకారం చేయడమే బిజెపి లక్ష్యం. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా పార్టీ సిద్ధాంతాలు, జాతీయత భావం, సేవా దృక్పథం, క్రమశిక్షణ, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి వంటి అంశాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రధానమంత్రి నాయకత్వంలో "సబ్కా సాథ్ సబ్ కా వికాస్ సబ్ కా విశ్వాస్ సబ్ కా ప్రయాస్" లక్ష్యాలతో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. ఆ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉంది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రభారి డా. విజయచందర్ గారు, కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు గోలి మధుసూదన్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు రంగా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ హత్య కేసును ఛేధించిన పోలీసులు

- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన వైరా ఏసీపీ సారంగపాణి




**దశ, మధిర:** మధిర రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణాపురం గ్రామం నక్షత్ర ఓపెన్ వెంచర్ ప్రాంతంలో మే 15న జరిగిన మహిళ హత్య కేసును మధిర రూరల్ పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు వైరా ఏసీపీ సారంగపాణి తెలిపారు. కేసు వివరాల ప్రకారం... మే 16 న గోపిశెట్టి సాయిరామ్ @ సాయి అనే వ్యక్తి తన అక్క గోపిశెట్టి కల్పన (28), నివాసం మేడూరు గ్రామం, గంపలగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా, కనిపించడం లేదని కల్పన ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలో ఉద్యోగం చేస్తూ ప్రతిరోజు లాగే మే 15న ఉదయం మేడూరు నుండి మధిరకు విధులకు వెళ్తున్నానని ఇంటి నుండి బయలుదేరిన ఆమె ఆ రోజు కార్యాలయానికి హాజరు కాలేదని సహోద్యోగి ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందిందని, అదే రోజు యార్లగడ్డ చెన్నారావు అనే వ్యక్తి 'మీ అక్క నా దగ్గర ఉంది, మాట్లాడుకోవాలి' అంటూ ఫోన్ సందేశం పంపినట్లు ఫిర్యాదుదారు తెలిపారు.

అనంతరం సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా గాలింపు చేపట్టగా, కృష్ణాపురం గ్రామ శివారులోని నక్షత్ర ఓపెన్ వెంచర్ ప్రాంతంలో కల్పన మృతదేహం లభ్యమైందని తెలిపారు. ఆమె మెడ, నోటి చుట్టూ చున్నీ బిగించి హత్య చేసినట్లు గుర్తించారు. మధిర రూరల్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని పేర్కొన్నారు. దర్యాప్తులో భాగంగా సాక్షులను విచారించగా, నిందితుడు యార్లగడ్డ అంకుశరావు @ చెన్నారావు (30), కనుమూరు గ్రామం, గంపలగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా వాసి, మృతురాలితో సన్నిహిత సంబంధం కొనసాగించినట్లు వెల్లడైందన్నారు. వ్యక్తిగత సంబంధాల విషయంలో ఇద్దరి మధ్య తరచూ వివాదాలు జరుగుతున్నట్లు విచారణలో తేలిందన్నారు. కేసు నమోదు అనంతరం నిందితుడు కోసం (3) ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి మరియు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితుడుని అదుపులోకి తీసుకోడం జరిగిందని తెలిపారు. నిందితుడు మృతురాలిని తన ద్విచక్ర వాహనంపై కృష్ణాపురం సమీపంలోని ఏకాంత ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ ఇద్దరి మధ్య జరిగిన వాగ్వాదంలో, తమ సంబంధం గురించి తన భార్యకు చెబుతానని మృతురాలు హెచ్చరించడంతో, కోపోద్రిక్తుడైన నిందితుడు చున్నీతో ఆమె మెడ బిగించి హత్య చేసినట్లు విచారణలో ఒప్పుకున్నాడు. అంబరుపేట వెంచర్ ప్రాంతంలో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుండి మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి, అనంతరం నిందితుడిని గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరుపరచనున్నట్లు తెలిపారు.

## మైప సాయి కిరణ్‌కు రూ.2.50 లక్షల ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**దశ, మణుగూరు:** పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా నిరంతరం ప్రజలకు అండగా నిలుస్తున్న పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. మణుగూరు మండలం గుట్ట మల్లారం గ్రామానికి చెందిన మైప సాయి కిరణ్ (S/o బాబూరావు) అనారోగ్యంతో బాధపడుతూ అత్యవసర వైద్య చికిత్స అవసరం ఏర్పడిన విషయం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి రావడంతో వెంటనే స్పందించి రూ.2 లక్షల 50 వేల విలువైన ఎల్ఓసీ (LOC) మంజూరు చేయించారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందలేని పరిస్థితిలో ఉన్న కుటుంబానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సహాయం చేయడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య రక్షణ ప్రభుత్వ బాధ్యత అని, పేద ప్రజలు డబ్బుల కొరతతో వైద్య చికిత్సకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం పలు ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, నియోజకవర్గ ప్రజలకు అవసరమైన ప్రతి సహాయాన్ని అందించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకొని వెంటనే స్పందించడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని పేర్కొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నియోజకవర్గంలోని ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.

## సింగరేణి కొలువులో ఆదివాసి ఆణిముత్యం

- శానిటరీ ఇన్స్పెక్టర్ గా ఎంపికైన పాయం రామక్రిష్ణ
- సీఎంఓ ఆర్.కిరణ్ రాజు కుమార్ చేతుల మీదుగా పదవి బాధ్యతలు అప్పగింత
- రామక్రిష్ణను అభినంధించిన గ్రామస్తులు



**దశ, పినపాక :** ఏజెన్సీ కరకగూడెం మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన పాయం కన్నయ్యలక్ష్మి దంపతుల రెండో కుమారుడు పాయం రామకృష్ణ ప్రభుత్వ పాఠశాలలో కష్టపడి చదువుకొని సింగరేణి సంస్థలో 2020లో సింగరేణి ఉద్యోగం సాధించి,శ్రీరాంపూర్ సింగరేణి అండర్ గ్రౌండ్ ట్రామర్ గా విధులు చేపట్టారు.అనంతరం సింగరేణిలో 2024 శానిటరీ ఇన్స్పెక్టర్ నోటిఫికేషన్ కు సిద్ధమై ఓపెన్ కేటగిరిలో సింగరేణి శానిటరీ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం సాధించాడు. రామక్రిష్ణ 2004లో భద్రాచలం కొత్తూరు నారాయణపురం ఆశ్రమ ఉన్నత పాఠశాల పదో తరగతిలో 513 మార్కులతో భద్రాచలం డివిజన్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు.

అప్పుడు ఉన్న పరిస్థితుల్లో పదో తరగతి పాస్ అవ్వాలంటే సాధ్యం కాని పరిస్థితి. ఇంటర్మీడియట్ చదువుతూ ఆర్ఎంపి వైద్యుడిగా పని చేస్తూ ఇంటర్మీడియట్, డిగ్రీ,పీజీ(కెమిస్ట్రీ),బీఈడీ పూర్తి చేసుకుని 2020లో గురుకులంలో ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయుడిగా సేవలందించాడు.కరోనా ప్రభావంతో మళ్ళీ ఆర్ఎంపి గా పని చేస్తూ కుటుంబ బాధ్యతలు నిర్వహించాడు.

తరువాత ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని పట్టుదలతో 2022లో సింగరేణి సంస్థలో అండర్ గ్రౌండ్ ట్రామర్ ఉద్యోగం సాధించి,విధులు నిర్వహిస్తున్న సమయంలో సింగరణి శానిటరీ ఇన్స్పెక్టర్ ఉద్యోగం సాధించడం విశేషం. శానిటరీ ఇన్స్పెక్టర్ ఉద్యోగం సాధించిన రామకృష్ణ మాట్లాడుతూ..

తన వ్యక్తిగత విజయాలతో ఆగిపోకుండా గ్రామీణ ప్రాంతాల యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో 12 లక్షల పెట్టుబడితో ఆర్కే మార్ట్ ఫర్ ఆల్ ఈవెంట్స్ పేరుతో బిజినెస్ ప్రారంభించి,ఉద్యోగం లేక బాధపడుతున్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి,ఆర్థిక భరోసా అందిస్తున్నాడు.ప్రతి ఒక్కరికి కల ఉంటుంది. ఆ కలను సహకారం చేసుకోవాలంటే కష్టపడాలని సూచించారు.ముఖ్యంగా ఏజెన్సీలో కష్టపడకుండా ఉద్యోగం సాధించాలంటే అసలు సాధ్యం కాదని.మనలో మనకు సంకల్పం ఉంటే ఎంతటి దైన సాధ్యమవుతుందని తెలిపారు.ఇప్పుడున్న పరిస్థితుల్లో యువత సమయాన్ని సద్వినియోగం చేసుకొని జీవితాన్ని స్థిరపడే విధంగా ముందుకు కొనసాగాలని సూచించారు. నేను పేద కుటుంబంలో పుట్టి నా తల్లిదండ్రులను కష్టపడి చదివించి ఇంతటి శ్రీకారం చుట్టినందుకు వారి రుణం ఎప్పటికీ మర్చిపోలేని జీవితాంతం వారికి రుణపడి ఉంటానని అన్నారు. ప్రజా ఆరోగ్యం,పారిశుద్ధ్యం మరియు పరిశుభ్రత పర్యవేక్షించే ఉద్యోగం సింగరేణిలో సాధించినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నాడు.సింగరేణి సంస్థ శానిటరీ ఇన్స్పెక్టర్ ఉద్యోగం సాధించినందుకు గ్రామస్తులు రామకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు.

## తూళ్ల వీరేందర్ గౌడ్ కు స్వాగతం పలికిన బీజేపీ నేతలు



**దశ, పాల్వంచ:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్ భద్రాచలం వెళ్తున్న సందర్భంగా పాల్వంచ దమ్మపేట సెంటర్‌లో బీజేపీ జిల్లా నాయకులు పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు ఆకుల నాగేశ్వరావు, విద్యాసాగర్, మాదారపు లక్ష్మణ్, నాగేంద్ర బాబు, అశోక్, శ్యామ్ ,సురేష్, విజయ్, బాలాజీ, శేఖర్, శ్రీను, శివ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.